క్లుప్తంగా

వైభవంగా పునీత చిన్నప్ప మహోత్సవం



కూచిపూడి(వేమూరు): ఏటా జనవరి 25న పునీత చిన్నప్ప మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఫాదర్ అనిల్ కుమార్ పేర్కొన్నారు. అమర్తలూరు మండలం కూచిపూడి గ్రామంలోని ఆర్‌సీఎం చర్చిలో గురువారం పునీత చిన్నప్ప మహోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ సమన్వకర్త వరికూటి అశోక్‌బాబును సత్కరించారు. గ్రామస్తులకు అన్నసంతర్పణ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ యలవర్తి సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రేపు వైఎస్సార్ సీపీ విస్తృతస్థాయి సమావేశం

భట్టిప్రోలు: స్థానిక వ్యవసాయశాఖ మార్కెట్ యార్డ్‌లో శనివారం ఉదయం 10:30 గంటలకు వైఎస్సాఆర్ సీపీ మండల విస్తృతస్థాయి సమావేశం జరుగుతుందని పార్టీ కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా వేమూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు విచ్చేస్తారని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని పేర్కొన్నారు.

జనరిక్ మందుల దుకాణం ప్రారంభం

భట్టిప్రోలు: ప్రధాన మంత్రి జనరిక్ మందుల దుకాణాన్ని గురువారం భట్టిప్రోలు పీఏసీఎస్ ఆధ్వర్యంలో జిల్లా సహకార అధికారి(డీసీఓ) కేవీ రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత కలిగిన మందులను తక్కువ ధరకు అందించేందుకు జనరిక్ మెడికల్ షాపును ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. సీఎస్‌సీఆర్ మరకా రవికుమార్, పీఏసీఎస్ చైర్పర్సన్ గుమ్మడి సాంబశివరావు, జీడీసీసీబీ మేనేజర్ ఎస్.అరుణ్, సూపర్ వైజర్ డీవీటీఎస్ ప్రసాద్, సొసైటీ సభ్యులు కుక్కల వీర రాఘవయ్య(పండు), సొసైటీ సీఈఓ వేములపల్లి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

వేమూరు రూరల్ సీఐగా రామకృష్ణ



వేమూరు: వేమూరు రూరల్ సీఐగా పసుపులేటి రామకృష్ణ గురువారం బాధ్యతలు చేపట్టారు. గత సీఐ వెంకటేశ్వరరావు ఉద్యోగోన్నతిపై ఒంగోలు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎస్పీగా వెళ్లారు. ఆయన స్థానంలో బాపట్ల జిల్లా ఎలక్షన్ సెల్ సీఐగా పని చేస్తున్న రామకృష్ణ ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ఇక్కడకు బదిలీ అయ్యారు. ఎన్నికల నోటిఫికేషన్ విడదల చేసిన వెంటనే ప్రతి గ్రామంలో గొడవలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని చెప్పారు.

చర్చి నిర్మాణానికి విరాళం



బాపట్ల: పారిశ్రామిక వేత్త ఆర్మీ విజయ్ పేరలి, బక్కవారి పాలెం గ్రామంలోని చర్చి ప్రతిష్ఠ మహోత్సవంలో గురువారం పాల్గొని, సంఘానికి రూ.30వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్చిని సంఘ సభ్యులందరూ సమష్టిగా నిర్మించుకోవడం ఆనందదాయకమన్నారు. తనవంతు సాయాన్ని అందించినట్లు తెలిపారు. ఆర్మీ విజయ్‌ని సంఘ పెద్దలు సన్మానించారు.

భాష్యంలో స్పోర్ట్స్ మీట్



రేపల్లెరూరల్: పట్టణంలోని భాష్యం పబ్లిక్ స్కూల్లో గురువారం స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. మోర్లవారిపాలెం సర్పంచ్ యార్లగడ్డ లక్ష్మీ తిరుపతమ్మ, స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాటర్ కూలర్ బహూకరణ



నగరం: పెద్దవరం జెడ్పీ ఉన్నత పాఠశాలకు ఉపాధ్యాయుడు నెహ్రూ వాటర్ కూలర్‌ను బహూకరించారు. హెచ్ఎం బదిరీ నారయణ గురువారం ఆయనను అభినందించారు. రూ.10వేల విలువ చేసే కూలర్‌ను అందించడం అభినందనీయమన్నారు. ఎస్ఎంసీ చైర్మన్ సుబ్బారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

నగరం: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని సమర్థవంతమైన ప్రభుత్వాలను ఎన్నుకోవాలని తహసీల్దారు ఎం.ప్రమీల పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం గురువారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో తహసీల్దారు మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యం తెలుసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. తొలుత తహసీల్దారు కార్యాలయ సిబ్బందితో ఆమె ప్రతిజ్ఞ చేయించారు. స్థానిక ఎస్వీఆర్ఎం కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన సదస్సు నిర్వహించారు. డెప్యూటీ తహసీల్దారు ఎం.శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థులకు ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరికృష్ణ, వైఎస్ ప్రిన్సిపల్ పూషడపు వెంకటనారయణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

వెల్లటూరు(భట్టిప్రోలు): జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం వెల్లటూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు కె.అరుణకుమారి మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో ఓటు, ఎన్నికల ప్రాధాన్యం విద్యార్థులకు వివరించేందుకు క్విజ్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రథమ స్థానంలో వి.భాగ్యశ్రీ, వి.అంజు, ఎస్కే ఇస్రా, ద్వితీయ స్థానంలో డి.సురేష్, సీహెచ్ అఖిల్, ఎల్.గణేష్ కుమార్ నిలిచారని వెల్లడించారు. ఈ క్విజ్‌ను సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు గుర్రం మురళీమోహన్, ఎస్కే సుభానీ నిర్వహించారు. ఉపాధ్యాయులు కె.శివరామకృష్ణ, ఆర్.సుధాకర్, పి.ఎస్టేట్ బాబు, కె.కుటుంబరావు, శైలజ, ఆశాలత, పాల్గొన్నారు. టీఎంరావు హైస్కూల్‌లో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా హెచ్ఎం చందలూరి రామకోటేశ్వరరావు ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ చేయించారు.

అమర్తలూరు(వేమూరు): ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సక్రమంగా వినియోగించుకోవాలని ఎంఈఓ కనపాల రమేష్ అన్నారు. అమర్తలూరు మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం



నగరం తహసీల్దారు కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది

నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు మెహర్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

బాపట్ల అర్బన్: ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ప్రధాన పాత్ర వహిస్తాయని ఊరూరా జన విజ్ఞానం వేదిక రాష్ట్ర నాయకుడు కోటా వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. జాతీయ ఓటరు దినోత్సవ సందర్భంగా గురువారం బాపట్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'ప్రజాస్వామ్యంలో ఎన్నికలు.. ఓటరు చైతన్యం' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్కే అబ్దుల్ కలాం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా.. ప్రజలకు మేలు చేసే నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదన్నారు. విద్యార్థులతో రాజనీతి శాస్త్రం అధ్యాపకురాలు ఎం.నైమిష ప్రతిజ్ఞ చేయించారు.

సంక్షేమ పథకాల అమలుపై శ్రద్ధ వహించాలి

బాపట్ల అర్బన్: సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందించేందుకు అధికార యంత్రాంగం శ్రద్ధ తీసుకోవాలని బాపట్ల ఎంపీపీ చిన్న పోతుల హరిబాబు పేర్కొన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంపీపీ అధ్యక్షత వహించి, మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా వేలాది మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందిస్తున్నట్లు



హైస్కూల్‌లో ఓటరు ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు



అమర్తలూరు జెడ్పీ పాఠశాలలో ప్రతిజ్ఞ



ఓటరు ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీడీఓ శరత్‌బాబు

తెలిపారు. బలహీన వర్గాలకు మరింత మేలు చేసేందుకు కులగణన సర్వేని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఎంపీడీఓ పులి శరత్‌బాబు అందరితో ప్రతిజ్ఞ చేయించారు. సమావేశంలో ఏఓ జేబీఎస్ రజని, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులు అభివృద్ధి పనులను వివరించారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు



కొల్లూరు: షటిల్ బ్యాడ్మింటన్ విన్నర్స్, రన్నర్స్‌తో వ్యాయామోపాధ్యాయుడు



కొల్లూరు: ఉత్సాహంగా క్రికెట్ మ్యాచ్

కొల్లూరు: ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గస్థాయి ఆటల పోటీలు గురువారం హోరాహోరీగా జరిగాయి. క్రికెట్, బ్యాడ్మింటన్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. చుండూరు పురుషుల క్రికెట్ జట్టు, వేమూరు మండలం మహిళా క్రికెట్ జట్టు నియోజకవర్గ స్థాయి విజేతలుగా నిలిచాయి. బ్యాడ్మింటన్‌లో కొల్లూరు పురుషులు, మహిళా జట్లు విజయకేతనం ఎగురవేశాయి. మ్యాచ్‌లను తిలకించేందుకు అధిక సంఖ్యలో ప్రేక్షకులు హాజరయ్యారు. వేమూరు ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, ఆటల పోటీల ఇన్‌చార్జి గోపాలరెడ్డి, పీడీ పెదపూడి నాగేశ్వరరావు, రవిరాజ, విజయలక్ష్మి, సురేంద్ర, రాజేష్, శ్రీనివాసరెడ్డి ఆటల పోటీలను పర్యవేక్షించారు.

క్రీడాకారులకు అభినందన

నగరం: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎస్వీఆర్ఎం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చియ్య చౌదరి పేర్కొన్నారు. స్థానిక కళాశాలలో గురువారం జరిగిన క్రీడాకారుల అభినందన సభలో ఆయన పాల్గొని, మాట్లాడారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో ఇటీవల జరిగిన అంతర్ కళాశాలల బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి, ఆరుగురు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు. కళాశాల యాజమాన్యం వీరికి ఆర్థిక సహకారం అందిస్తుందని చెప్పారు. క్రీడాకారులను సన్మానించారు. ప్రిన్సిపల్ హరికృష్ణ, పీడీ సాంబమూర్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు షీల్డ్‌లు అందజేస్తున్న కరస్పాండెంట్ బుచ్చియ్య చౌదరి



రేపల్లెలో వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

ఉత్సాహంగా ఆడుతున్నారు..

రేపల్లె రూరల్: పట్టణంలోని ప్రభుత్వ ఏబీఆర్ డిగ్రీ కళాశాలలో నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు గురువారం రెండవ రోజు ఉత్సాహంగా జరిగాయి. క్రీడా మైదానంలో ఖోఖో, వాలీబాల్‌లో పలు జట్లు తలపడ్డాయి. పోటీలను మున్సిపల్ కమిషనర్ విజయసారథి, ఎంపీడీఓ శివ పార్వతీ, సచివాలయ సిబ్బంది పర్యవేక్షించారు.

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్



బాపట్లటౌన్: ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో గురువారం జిల్లాలోని పోలీసులకు ఎన్నికలపై మూడవ విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఎన్నికల విధివిధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికా బద్ధంగా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్‌జారీ అయినప్పటి నుంచి ఎన్నికల ప్రక్రియ పూర్తి స్థాయిలో ముగిసే వరకు పోలీసు ఆఫీసర్లు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, రేపల్లె డీఎస్పీ టి.మురళీకృష్ణ, ఎస్బీ సీఐ వి.సూర్యనారాయణ, డీసీఆర్బీ సీఐ మురళీకృష్ణ, ఎలక్షన్ సెల్ సీఐ రామకృష్ణ, స్పందన సెల్ సీఐ మాలకొండయ్య, జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

గ్రామీణ విద్యార్థులకు డిజిటల్ విద్య



డిజిటల్ క్లాస్‌లను ప్రారంభిస్తున్న డైరెక్టర్ సురేష్‌బాబు

బాపట్ల: గ్రామీణ విద్యార్థులు కార్పొరేట్ విద్యను అందిపుచ్చుకోవాలనే లక్ష్యంతో ఆడవిపల్లి పాలెంలో డిజిటల్ క్లాస్ రూములను ఏర్పాటు చేయటం జరిగిందని ఎస్‌టూ నీడ్స్ సంస్థ డైరెక్టర్ తోట సురేష్‌బాబు తెలిపారు. గ్రామీణ విద్య కేంద్రం నాలుగో వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూములను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తోట రమ్య పావని, గ్రామస్తులు గోగు శివ, సిరిపిల్లి దివ్య, మల్లాది రత్నం, ద్రక్షవల్లి, ఏరిపల్లి పాల్గొన్నారు.

ఉత్తమ ఏఈగా యల్లావుల కోటేశ్వరరావు



బాపట్లటౌన్: విద్యుత్‌శాఖ మండల ఏఈ యల్లావుల కోటేశ్వరరావు సీపీడీసీఎల్ డిస్కమ్‌లో ఉత్తమ ఏఈ అవార్డుకు ఎంపికయ్యారు. శుక్రవారం విజయవాడలో జరగనున్న గణతంత్ర దినోత్సవంలో విద్యుత్ శాఖ సీఎండీ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు. దీంతో డివిజన్‌లోని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు ఏఈ కోటేశ్వరరావును అభినందించారు.

వైభవంగా భరతమాత పూజా దినోత్సవం



స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు

పాత గుంటూరు: రిపబ్లిక్ డే పురస్కరించుకొని బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలోని పద్మావతి కల్యాణ వేదికగా సంస్కార భారతి వ్యవస్థాపకులు ఇండ్ల శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో డిసెంబరు 19 నుంచి ఈ నెల 25 వరకు భరతమాత పూజా దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ముగింపు సభలో అతిథులుగా డాక్టర్లు ఉమాశంకర్ , హరికృష్ణ, శేషయ్య, శిరీష, చార్టర్డ్ అకౌంటెంట్ బ్రహ్మం, ఆలయ అధ్యక్షుడు సీహెచ్. మస్తానయ్య, కార్యదర్శి బొర్రా ఉమా మహేశ్వరరావు పాల్గొని, జ్యోతి ప్రకాశనంతో కార్యక్రమాల్ని ప్రారంభించారు. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణతో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నాయి. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

క్రికెట్‌కు వెంకటేశ్వరరావు సేవలు వెలకట్టలేనివి

గుంటూరు వెస్ట్ (క్రీడలు): ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌కు మొహమాటం వెంకటేశ్వరరావు సేవలు వెలకట్టలేనివని జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు రమణమూర్తి తెలిపారు. మొహమాటం ద్వితీయ వర్ధంతిని గురువారం అరండల్‌పేటలోని పిచ్చుకులగుంట క్రీడా మైదానంలో నిర్వహించారు. రమణమూర్తి మాట్లాడుతూ జిల్లా క్రికెట్ సంఘానికి మొహమాటం వెంకటేశ్వరరావు 24 ఏళ్ల పాటు కార్యదర్శిగా సేవలందించి అభివృద్ధి చేశారని తెలిపారు. ఆయన హయాంలో ఎం.ఎస్.కె. ప్రసాద్ లాంటి ఎంతో మంది జాతీయ, అంతర్జాతీయ క్రికెట్‌లో రాణించారని పేర్కొన్నారు. రంజీ జట్టులో అరడజను క్రికెటర్లు జిల్లా వాసులే ఉండేవారని చెప్పారు. ఎందరో పేద క్రికెటర్లకు సాయం చేసి నిలబెట్టిన మొహమాటం లేకపోవడం తీవ్రమైన లోటని తెలిపారు. ఆయన చిత్రపటానికి రమణమూర్తితో పాటు జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి దాసరి రమేష్ కుమార్, మాజీ క్రికెటర్లు సరస్వతీరెడ్డి, శరత్, ఇండ్ల భాస్కర్, రామకృష్ణ పరమహంస తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



మొహమాటం వెంకటేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రమణమూర్తి

జీవ వైవిధ్య పరిరక్షణకు బయోడైవర్సిటీ బోర్డు కృషి

ఏఎన్‌యూ: జీవ వైవిధ్య పరిరక్షణకు బయోడైవర్సిటీ బోర్డు కృషి చేస్తోందని చైర్మన్ డాక్టర్ బండి మరియకుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన పలువురు శాస్త్రవేత్తలతో కలిసి గురువారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీని సందర్శించారు. ఈ సందర్భంగా బి.ఎం.కె.రెడ్డి యూనివర్సిటీలోని బోటనీ, మైక్రోబయాలజీ విభాగంలో విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మరియకుమార్‌రెడ్డి బయో డైవర్సిటీ చట్టం-2002 ఆవశ్యకత, ఏపీలో బయోడైవర్సిటీ బోర్డు చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. జీవ వైవిధ్యం ప్రాముఖ్యత, అది అంతరించి పోవడానికి గల కారణాలు, దాన్ని నివారించడానికి బయోడైవర్సిటీ బోర్డు చేపడుతున్న చర్యలను తెలియజేశారు. ఎమ్మెస్సీ ఫారెస్ట్రీ కోర్సు చదివిన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని, మారుతున్న పర్యావరణ పరిస్థితుల్లో వారికి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం బోర్డు చేయబడుతున్న కార్యక్రమాలలో విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విభాగాధిపతి ప్రొఫెసర్ మల్లికార్జున మాట్లాడుతూ ఈ ఏడాది ఎంఎస్సీ ఫారెస్ట్రీ కోర్సును ప్రారంభించామన్నారు. పరిశోధకులు డాక్టర్ కళ్యాణి బాయ్, రీజినల్ బయోడైవర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ చెన్నకేశవ నాయక్, గ్రీన్ ఫండ్ ఆఫీసర్ బి. వెంకటేశ్వర్లు, విభాగం అధ్యాపకులు ఉమామహేశ్వరరావు, తిరుపతిరావు, ఎస్ఎం ఖాసిం, పీఎస్ఎన్ రాజు, జ్యోతి ఆదిత్య దాస్, విజయ్ కుమార్, కె. బాబు పాల్గొన్నారు.

జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ

విశ్వవిద్యాలయంలోని విద్యా విభాగం ఆధ్వర్యంలో మార్చి 6, 7 తేదీలలో నేషనల్ వర్క్ షాప్‌ను నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ డాక్టర్ పి. బ్రహ్మజీరావు తెలిపారు. వర్క్‌షాప్ బ్రోచర్‌ను వీసీ ఆచార్య పిజ రాజశేఖర్ గురువారం ఆవిష్కరించారు. సదస్సు డైరెక్టర్ మాట్లాడుతూ 'అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ మెథడాలజీ' అనే అంశంపై వర్క్ షాపు నిర్వహిస్తున్నామని తెలిపారు. వర్క్ షాప్ నిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఎం. వసంతరావు మాట్లాడుతూ ఆసక్తి ఉన్నవారు ఫిబ్రవరి 15వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ టి. స్వరూపరాణి, విద్యా విభాగం అధ్యాపకులు డాక్టర్ టి. సందీప్, డాక్టర్ ఆర్. శివరామిరెడ్డి పాల్గొన్నారు.

పలు ప్రాంతాలను సందర్శించిన టూరిజం విద్యార్థులు జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా నాగార్జున విశ్వవిద్యాలయ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ విభాగం విద్యార్థులు కొండపల్లి ఖిల్లాను సందర్శించారు. తెల్ల పుణికి చెక్కతో కొండపల్లి బొమ్మలను తయారు చేసే సంప్రదాయక కళను సజీవంగా ఉంచుతున్న స్థానిక కళాకారులతో సంభాషించారు. అనంతరం విజయవాడ స్వరాజ్ మైదానంలో ఐక్యత, సమానత్వం, సామాజిక న్యాయానికి శక్తివంతమైన ప్రతీకగా నిలిచిన భారతరత్న అంబేడ్కర్ విగ్రహ ప్రాంగణాన్ని విద్యార్థులు సందర్శించారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ పి. పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

వెల్లువలా సంక్షేమ పథకాల అమలు..

ఎమ్మెల్యే కోన రఘుపతి



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రఘుపతి

బాపట్ల: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు వెల్లువలా ప్రవహిస్తున్నాయని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొన్నారు. పట్టణంలోని భీమావారిపాలెంలో రూ.80లక్షలతో చేపట్టిన రోడ్డు పనులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భీమావారిపాలెంలో రూ.8.5 కోట్లతో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎ.భానుప్రతాప్, పార్టీ పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్‌బాబు, నాయకులు చేజర్ల నారాయణరెడ్డి, సీకే నాయుడు, జాలమ్మ, లేళ్ళ వెంకటప్పయ్య, రౌతు రామాంజనేయులు, చింతల రాజశేఖర్, ఇనగలూరి మాల్యాద్రి, షేక్.సయ్యద్ పీర్, నర్రావుల వెంకట్రావు, రంగారావు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ..

పిట్టలవానిపాలెం: బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి పిట్టలవానిపాలెం గ్రామంలో కోన ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం 2,700 మంది సామాజిక పింఛనుదారులకు ఎమ్మెల్యే దుప్పట్లు పంపిణీ చేశారు. పేదవాడికి కష్టం వచ్చిందంటే కోన ఛారిటబుల్ ట్రస్టు ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.

ఐటీ రంగంలో ఉజ్వల భవిష్యత్తు

గుంటూరు ఎడ్యుకేషన్: ఐటీ రంగంలో చోటు చేసుకుంటున్న సమూల మార్పులతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని గుంటూరు చలమయ్య-కర్పూరపు వెంకట నారాయణ డిగ్రీ కళాశాల అధ్యక్షుడు పచ్చిపులుసు రాఘవరావు పేర్కొన్నారు. సంగడిగుంటలోని చలమయ్య కళాశాలలో ప్రోగ్రామింగ్ పైథాన్‌పై రెండు నెలలు పాటు శిక్షణ పొందిన బీకాం తృతీయ సంవత్సర విద్యార్థులకు గురువారం సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రాఘవరావు మాట్లాడుతూ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో వస్తున్న మార్పులతో ప్రపంచవ్యాప్తంగా అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని తెలిపారు. కళాశాల కార్యదర్శి కర్పూరపు రామకృష్ణ ప్రభు, ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు, శిక్షకులు శ్రీనివాస్, గోపాల్, కోశాధికారి జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కాపు సంక్షేమం వైఎస్సార్ సీపీతోనే సాధ్యం

వైఎస్సార్ సీపీ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు



పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

చావలి(వేమూరు): ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వైఎస్సార్ సీపీ సమన్వకర్త వరికూటి అశోక్‌బాబు అన్నారు. చావలి గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులతో ఆయన గురువారం సమావేశం నిర్వహించారు. కాపు సామాజిక వర్గాన్ని మొదట్నుంచి అణచివేస్తున్న తెలుగుదేశం పార్టీకి జనసేన పార్టీ మద్దతు ఇవ్వడం శోచనీయమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ సీపీలో కాపు సామాజిక వర్గానికి పెద పీట వేశారని గుర్తుచేశారు. మహిళలను కాపు నేస్తం ద్వారా ఆదుకోవడం జరిగిందన్నారు. సీఎం వైఎస్ జగన్ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇంత వరకు ఏ ప్రభుత్వం అందించలేదని వరికూటి స్పష్టం చేశారు. వైఎస్సార్ సీపీకి కాపు సామాజిక వర్గం ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు బొల్లిముంత ఏడుకొండలు, గాజుల భాను ప్రకాశ్, గాజుల వెంకట క్రిష్ణారావు, గాజుల చిన్న భాను, గోపాలం రాము, విష్ణు మొలకల వాలేశ్వరరావు, దత్తు కోటేశ్వరరావు, సోమరౌతు జయలక్ష్మి, తోటకూర సత్యనారాయణ, పోకూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.